21. నారాయణ గాయత్రి – ఓం నారాయణాయ విద్మహే వాసుదేవాయ ధీమహి, తన్నోనారాయణః ప్రచోదయాత్.

22. హయగ్రీవ గాయత్రి – ఓం వాగీశ్వరాయ విద్మహే హయగ్రీవాయ ధీమహి, తన్నోహయగ్రీవః ప్రచోదయాత్.

23. హంస గాయత్రి – ఓం పరమహంసాయ విద్మహే మాహాహంసాయ ధీమహి, తన్నోహంసః ప్రచోదయాత్.

24. తులసీ గాయత్రి – ఓం శ్రీతులస్యై విద్మహే విష్ణుప్రియాయ ధీమహి, తన్నో బృందాః ప్రచోదయాత్.

## శ్రీ గురు దేవ దత్త గాయత్రీ మంత్రం

ఓం సచ్ఛిదానందాయ విద్మహే
గురు శ్రేష్ఠాయ ధీమహి
తన్నో బ్రహ్మ ఋషిః ప్రచోదయాత్.

**శ్రీ అయ్యప్ప గాయత్రి**

ఓం భూతనాథాయ విద్మహే భవపుత్రాయ ధీమహి, తన్నోషష్టా ప్రచోదయాత్.

**శ్రీ శ్రీనివాస (వేంకటేశ్వర) గాయత్రి**

ఓం నిరంజనాయ విద్మహే, నిరాధారాయ ధీమహి, తన్నోశ్రీనివాస ప్రచోదయాత్.

**శ్రీ కార్తికేయ (షణ్ముఖ) గాయత్రి**

ఓం తత్ పురుషాయ విద్మహే మహాసేనాయ ధీమహి, తన్నోషణ్ముఖ ప్రచోదయాత్.

❊ ❊ ❊

# నవగ్రహ గాయిత్రి

**నవగ్రహ**

ఓం విశ్వమండలాయ విద్మహే
నవస్థానాయ ధీమహి
తన్నోగ్రహః ప్రచోదయాత్ ॥

**సూర్య**

ఓం అశ్వధ్వజాయ విద్మహే
పాశహస్తాయ ధీమహి
తన్నో సూర్యః ప్రచోదయాత్ ॥

**శుక్ర**

ఓం అశ్వధ్వజాయా విద్మహే
ధనుర్ హస్తాయ ధీమహి
తన్నో శుక్రః ప్రచోదయాత్ ॥

**చంద్ర**

ఓం తత్ సోమరాజాయ విద్మహే
మహారాజాయ ధీమహి
తన్నో చంద్రః ప్రచోదయాత్ ॥

**శని**

ఓం శనైశ్చరాయ విద్యహే
ఛాయాపుత్రాయ ధీమహి
తన్నో మందః ప్రచోదయాత్ ॥

**అంగారక**

అంగారకాయ విద్మహే
శక్తి హస్తాయ ధీమహి
తన్నో భౌమః ప్రచోదయాత్ ॥

**రాహు**

ఓం అశ్వధ్వజాయ విద్మహే
పద్మ హస్తాయ ధీమహి
తన్నో రాహుః ప్రచోదయాత్ ॥

**చంద్ర**

ఓం గజధ్వజాయ విద్మహే
శుక హస్తాయ ధీమహి
తన్నో చంద్రః ప్రచోదయాత్ ॥

**కేతు**

ఓం అశ్వధ్వజాయ విద్మహే
శూల హస్తాయ ధీమహి
తన్నో కేతుః ప్రచోదయాత్ ॥

**గురు**

ఓం అంగిరసాయ విద్మహే
సురాచార్యాయ ధీమహి
తన్నో గురుః ప్రచోదయాత్ ॥

శ్లో॥ త్రికాలయేం జపేన్మర్త్యః స్తోత్రమేతత్సుధీవరః
తస్మైదద్యుస్సుఖంతుష్టాః దశాస్వంతర్ధశాసుచ ॥

త్రికాలముయందు ఎవ్వడీస్తోత్రమును జపించుచున్నాడో అట్టివానికి దశా స్తర్దశల యందు గ్రహములు మంగళములనొసంగను.

శ్లో॥ అరిష్టాని ప్రణశ్యంతు దురితాని భయానిచ
శాంతిరస్తుగ్రహాః సర్వేకుర్వంతు సర్వమంగళమ్ ॥

ఏవిధమైన బాధలు కలుగక, నష్టములు, భయముతొలగి, గ్రహశాంతి జరిగి, సర్వశుభమంగళములు సర్వత్ర కలుగును.

* * *

# శాంతి మంత్రాలు

1. ఓం సహనావవతు । సహనౌభునక్తు । సహవీర్యం కరవావహై
తేజస్వి నావధీతమస్తు । మా విద్విషావహైః। ఓం శాంతిః శాంతిః శాంతిః

2. ఓం పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే
పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ఓం శాంతిః శాంతిః శాంతిః.

3. ఓం భద్రం కర్ణేభిః శ్రుణుయాయ దేవాః। భద్రం పశ్యేమాక్షిభిః యజత్రాః ।
స్థిరైరంగైస్తుష్టునాంసన్తమాభిః। వ్యాషేమ దేవహితం యదాయుః ఓం శాంతిః శాంతిః శాంతిః.

4. స్వస్తిన ఇన్ద్రో వృద్ధశ్రవాః । స్వస్తినః పూషా విశ్వదేవాః । స్వస్తి నస్తార్క్ష్యో అరిష్టనోభిమిః ।
స్వస్తినో బృహస్పతిదధాతు ఓం శాంతిః శాంతిః శాంతిః.

5. ఓం సర్వేవై సుఖినః సంతు, సర్వే సంతు నిరామయాః,
సర్వే భద్రాణి పశ్యంతు, మా కశ్చిత్ దుఃఖ మాప్నుయాత్. ఓం శాంతిః శాంతిః శాంతిః.

6. అసతోమా సద్గమయ । తమసోమా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతంగమయ । ఓం శాంతిః శాంతిః శాంతిః

7. ఓం సర్వేషాం స్వస్తిర్భవతు – సర్వేషాం శాంతిర్భవతు
సర్వేషాం పూర్ణంభవతు – సర్వేషాం మంగళం భవతు
సర్వేభవంతు సుఖినః – సర్వేసంతు నిరామయా
సర్వేభద్రాణి పశ్యంతు మాకశిత్దుఃఖ మాప్ను ఆకార్ । ఓం శాంతిః శాంతిః శాంతిః.

8. ఓం శంనో మిత్రః శం వరుణః శంనో భవత్సర్యమాః
శం నో ఇంద్రో బృహస్పతిః శంనో విష్ణు రురుక్రమః
నమో బ్రహ్మణే । నమస్తే వాయోః
త్వమేవ ప్రత్యక్షం బ్రహాస్మి । త్వమేవ ప్రత్యక్షం బ్రహ్మావదిష్యామి
ఋతం వదిష్యామి । సత్యం వదిష్యామి
తన్మామవతు । తద్వక్తారమవతు
అవతుమామ్ । అవతు వక్తారం – ఓం శాంతిః శాంతిః శాంతిః.

స్వస్తిః ప్రజాభ్యాం పరిపాలయంతామ్ । న్యాయేన మార్గేణ మహిం మహీశాః
గోబ్రాహ్మణేభ్యః శుభమస్తు నిత్యం । లోకాః సమస్తాన్తుః సుఖినోభవను ॥

ఆయుష్యకర్తా, ఆరోగ్యకర్తా, సంపత్కర్తా, పుష్టికర్తా, తుష్టికర్తా, వృద్ధికర్తాభవ.

# మంగళ శ్లోకాలు

**ఓం**

1. వాగర్ధా వివ సంప్రోక్తౌ, వాగర్థ ప్రతి పత్తయే
జగతః పితరౌవందే పార్వతీ పరమేశ్వరౌ ॥

2. జయతుఇతి బలోరామో లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతీ సుగ్రీవో రాఘవేణా భిపాలితః ॥

3. ఆపదామపహర్తారం, దాతారం సర్వసంపదాం,
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్" ॥

4. మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాబ్ధయే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళం ॥

## Birth Day (Prayer) by Swami Tejomayananda

జన్మ దినం ఇదం అ ఈ ప్రియ సఖే
సంతనౌతు తే సర్వదా ముదం
ప్రార్థాయామహే భవ శతాయుష్యే
ఈశ్వరస్సదా త్వం చ రక్షతు
పుణ్య కర్మణా కీర్తిం అర్జ్య
జీవనం తన భవతు సార్థకం

Dear friend : May this birth day bring auspiciousness and joy to you forever. Indeed, we all pray for your long life. May the lord always protect you. By noble deeds, may you attain fame and may your life be fulfilled.

## Wedding Anniversay

వివాహ దినం ఇదం భవతు హర్షదం
మంగళం తథా వాంచక్షేమదాం
ప్రతిదినం నవమం ప్రేమ వర్దతాం
శతగుణం కులం సదా హి మోదతాం
లోక సేవయ్యా దేవ పూజనం
గృహస్థ జీవనం భవతు మోక్షదం.

May this wedding day bring to both of you happiness, auspiciousness and well being. Day by day, may you discover new love for each other. May it grow a hundredfold and may your family ever rejoice. Through service to people as worship of God, may your household life lead you to liberation.

# శ్రీ వేంకటేశ్వర విభో

# నమస్సు - భవిష్యోత్తర పురాణం - వేంకటేశ స్తుతి

నమః శ్రీవేంకటేశాయ – అనే అష్టాక్షరీ మంత్రంతో మొదలైన స్తుతి దివ్యస్తుతి. పద్మనాభుడు విష్ణువు. ఆ పద్మమే బ్రహ్మకు కారణం. అందువల్ల విష్ణువు బ్రహ్మోదరుడు, లోకనాథుడు, లక్ష్మీకాన్తుడు, శాంతుడు, కృష్ణుడు, అద్భుత కర్మలు చేసేవాడు.

ప్రాకృతము కాని దివ్యవిగ్రహధారి శ్రీనివాసునికి నమస్కారములు. అనన్తరూపాలతో, అనంతశిరస్సులతో, అనంత బాహువులతో దీవించే అనంతునికి నమః.

సరీ సృపము (సర్పము, శేషుడు) గిరిగా మారినది. ఆ శేషగిరిన వెలసిన ప్రభువు గనుక – శేషగిరీశుడు (సరీ సృపగిరీశుడు). ఆ వేంకటేశ్వర పరబ్రహ్మమునకు నమోనమః.

శ్లో॥ నమః శ్రీవేంకటేశాయ నమో బ్రహ్మోదరాయ చ ।
నమో నాథాయ కాన్తాయ రమాయాః పుణ్యమూర్తయే ॥
నమః శాంతాయ కృష్ణాయ నమస్తే అద్భుత కర్మణే ।
అప్రాకృత మూర్తయే నిత్యమనన్త శిరసే నమః ॥
అనన్త శరీరాయ శ్రీనివాసాయతే నమః ।
అనన్త బాహవే శ్రీమన్ అనంతాయ నమోనమః ॥
సరీసృప గిరీశాయ పరబ్రహ్మన్! నమోనమః

## శ్రీ వేంకటేశ్వరస్వామి - దివ్య మంగళ విగ్రహం

**విగ్రహం :**

స్వామి వారి విగ్రహము "స్థానిక" (నిలబడిన) భంగిమలో కనిపించును.

స్వామివారు ఎత్తయిన పద్మములో నిలబడి ఉన్నారు.

పద్మపీఠిక నుంచి ప్రభువు కిరీటాగ్రము వరకు ఎత్తు 9'–9"

స్వామి వారి విగ్రహము ఆగమ, శిల్పశాస్త్రాలకు అతీతమైన రీతిలో దర్శనమిస్తుంది.

ఈ విగ్రహాన్ని "అరుణఘనశిలా" విగ్రహంగా పరిగణిస్తారు. అయితే నిత్యము "పునుగు నూనె"తో మర్దిస్తున్న కారణముగా అది నల్లరాతి విగ్రహంగా మనకు కనిపిస్తున్నది.

**శిరోజాలు :** స్వామివారి శిరోజాలు నిడువైనవే కాక తీరుగా అల్లిన జడ రూపములో కనిపిస్తాయి. అవి వెన్నెముక మీదుగా చాలా క్రింది వరకు వ్యాపించిన సంగతి అందరూ తెలియరాని విశేష విషయము.

**తలకట్టుపై రత్న కిరీటం :** ఈ రత్నకిరీటం 21 అంగుళముల ఎత్తు కలిగి ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది.

స్వామివారి శిరోజాలు, నేత్రాలు, ముక్కు, చెవులు నిడువైనవే కాక తీరుగా అల్లిన జడ రూపములో కనిపిస్తాయి. స్వామి వారి నేత్రాలు సమదృష్టిని ప్రసరిస్తూ ఉంటాయి. ముక్కు కొనదేరి ఉండదు. అయినా కాని అది చప్పిడి ముక్కు కాదు. అధరములో అందంగా ఉండి, ఆకర్షణీయంగాను, ఆహ్లాదాన్ని కలిగించే విధంగాను ఉంటాయి, చెవులు సమపాళ్ళ తీర్చిదిద్దినట్లుగా ఉంటాయి. స్వామివారి విగ్రము సౌందర్యలహరి.

**స్వామి వారి హస్తాలు 4 :** మీది ఎడమచేతిలోని శంఖానికి "పాంచజన్య" మని, కుడిచేతిలో ఉన్న చక్రానికి సుదర్శనమని పేరు. అయితే ఇవి మూల విగ్రహములోని భాగాలు కావు. క్రింద కుడి చేయి వరదముద్రను పట్టి ఉన్న కారణముగా 'వరదహస్త' మంటారు. క్రింది ఎడమ చేయి "కట్యమంచిత" ముద్రను పట్టి ఉన్నందున 'కట్యవలంబితహస్త' మంటారు. క్రింది ఎడమచేతి నాల్గువేళ్ళు ఎడమ తొడకు అభిముఖముగాను, బొటన వ్రేలు నడుమునకు సమాంతరముగాను ఉంటాయి. భక్తి రేఖకు సమాంతరమైన ఫలరేఖను సృజించే స్వామివారి మహిమను ఇది సూచిస్తున్నది.

స్వామి వక్షస్థలము కుడివైపు లక్ష్మీదేవి ఉన్నది. "ఆసన" భంగిమలో ఉన్న ఈ స్వరూపము మూల విగ్రహాలలో భాగమే. ఎడమవైపున పద్మావతి స్వరూపమున్నది. ఇది మూల విగ్రహంలో భాగము కాదు.

స్వామి వారి యజ్ఞోపవీతము, మెడలో నాల్గు హారాలు వ్రేలాడుతూ ఉంటాయి. వారి దండా భరణములో నాగా కృతిలో ఉంటాయి. నడుము నుంచి పాదముల వరకు స్వామి ధోవతి ధరించి ఉంటారు. నడుము పై భాగమున వస్త్రాచ్ఛాదన లేదు. వారికటి బంధము రెండంగుళాల మందాన స్పష్టముగా కనిపిస్తుంది. స్వామివారి భుజములపైన చారలు కనిపిస్తాయి. విల్లు, అమ్ములపొది ధరించడం వల్ల ఇవి ఏర్పడినట్లు పరిగణిస్తారు. స్వామివారి కాలి మడమలకు కడియాలు కూడా ఉన్నాయి.

**స్వామి వారి ఆభరణాలు :** స్వామివారిని ప్రతినిత్యము రకరాల ఆభరణాలతో అలంకరిస్తారు. వీటిలో 'మేరుపచ్చ' ప్రపంచములోనే పెద్దదైన 'మరకతములో' ఒకటి.

అమూల్యరత్నాలు పొదగబడిన సువర్ణకిరీటము. సువర్ణ ఖచిత రత్నాలతో ఒప్పారే మకరకుండలాలలు, శంఖము, చక్రము, పులిగోరులు తగిల్చిన స్వర్ణహారము మొదలగునవి.

హస్తములకు రత్నాలు పొదగబడిన బంగారు తొడుగులు. 'సూర్యకటారి' అనబడే రత్నమయమైన ఖడ్గము సువర్ణ యజ్ఞోపవీతము (ఇప్పుడు రెండు – కంచి స్వామివారు సమర్పించినది).

రెండు పాదాలకు బంగారు తొడుగులు, కటిబంధ మహాభరణము సుప్రభాతమాల, దశావతారాలను చెక్కిన ఒడ్డాణము.

లక్ష్మీ సువర్ణఫలకము పద్మావతీ సువర్ణ ఫలకము – ఇలా ఆభరణాలు అసంఖ్యాకము అమూల్యము.

ఎన్నిసార్లు దర్శించినా తనివితీరని మంగళ విగ్రహం.

## బ్రహ్మోత్సవాలు

తిరుమల వెళ్ళేటప్పుడు, ముఖ్యంగా కొండ ఎక్కేటప్పుడు, భక్తిభావన, శ్రద్ధ, గోవింద నామ స్మరణ చాలా అవసరం.

అన్నమయ్య కొండ అసలు స్వరూపాన్ని దర్శించి వర్ణించాడు. ఇది 'సకల సాలగ్రామమయము'. విష్ణుశక్తి దీపించే పరమ పుణ్యశైలం.

'వేదములే శిలలై వెలసినదీ కొండ
ఏ దెస పుణ్యరాసులే ఏరులైనదీ కొండ
శ్రీదేవుడుండేటి శేషాద్రి కొండ...

పాప వినాశనం వంటి మహాపుణ్య తీర్థాలున్నాయి. వాటిలో గొప్పది స్వామి పుష్కరిణి. దీని తీరంలో ఆది వరాహలక్ష్మీ భూదేవీ సహితంగా ఆదిలో వెలసి ఉన్నాడు. ఆయన మరో రూపమే శ్రీనివాసుడు. ఇద్దరూ ఒకే దైవము యొక్క రూపాలైనా అవతార మర్యాదల నతిక్రమించకుండా, శ్రీనివాసుడు వరాహస్వామి వారి అనుమతితో పుష్కరిణీ తీరాన నివాసం ఏర్పర్చుకొన్నాడు. దానికి బదులుగా ప్రథమ దర్శనం, ప్రథమ సేవ – ఆది వరాహస్వామికి ఆచరించాలనేది నియమం.

స్వామి పుష్కరిణి, నదీ రూపిణియైన సరస్వతీదేవి కోనేటి రూపమని పురాణాలు చెప్తున్నాయి. నారాయణుని మాటతో జ్ఞాన, ఆరోగ్య, ఐశ్వర్య ప్రదాయిని అయిన సరస్వతీ దేవి కోనేరుగా మారి కృతయుగంలోనే వెలసిందని పురాణ ప్రమాణం.

పద్మావతీ వివాహానంతరం, స్వామివారు ఈ గిరిపై, తొండమానుడు నిర్మించిన మందిరంలో కొలువున్నాడు. బ్రహ్మదేవుడు నాటి నుండి ఉత్సవాలు ప్రారంభించాడు.

'చకార కన్యామాసే ధ్వజారోహ మహోత్సవమ్ ।
ప్రతివర్షించ తత్సేవా – నిమిత్తం సర్వమానవాః ॥ (మార్కండేయ పురాణం)

ఆనాటి నుండి ప్రతీ ఏడూ ఈ ఉత్సవాలకు వివిధ దేశాల నుండి ప్రజలు అధికసంఖ్యలో వచ్చేవారని పురాణాలు ప్రవచిస్తున్నాయి.

శ్రీనివాసుని ఉత్సవాలకై, బ్రహ్మదేవుడు నాల్గురకాల మూర్తుల్ని నిర్మించినట్లు 'భవిష్యోత్తర పురాణం' చెప్తోంది.

1. ఉత్సవ శ్రీనివాసుడు, 2. ఉగ్రశ్రీనివాసుడు

3. సర్వాధిక శ్రీనివాసుడు 4. శ్రీలేఖక శ్రీనివాసుడు.

వేద సంప్రదాయం ప్రకారం బ్రహ్మదేవుడు నిర్మించాడు. ఈ మూర్తులు ఇప్పటికీ సంప్రదాయ సిద్ధంగా పూజలందుకుంటున్నాయి.

బ్రహ్మ ప్రారంభించిన ఉత్సవాల వైభవం (భవిష్యోత్తర పురాణం)

| | | |
|---|---|---|
| మొదటిరోజు | – | ధ్వజారోహణం – బంగారు తిరుచ్చి ఉత్సవం – రాత్రి (పెద్ద) శేషవాహనం |
| రెండవరోజు | – | పగలు (చిన్న) శేషవాహనం – రాత్రి హంసవాహనం. |
| మూడవ రోజు | – | పగలు – సింహవాహనం – రాత్రి ముత్యాల పందిరి. |
| నాలుగవరోజు | – | పగలు – కల్పవృక్షవాహనం – రాత్రి సర్వభూపాలవాహనం |
| ఐదవరోజు | – | పగలు – పల్లకీలో మోహినీ అవతారం – రాత్రి వేదమంత్రమూర్తి అయిన గరుడ వాహనునిపై స్వామి కొలువు. |
| ఆరవరోజు | – | హనుమద్వాహనం, సువర్ణ రథ రంగడోలోత్సవం, వసంతోత్సవం, రాత్రి ఐరావత గజరాజవాహనం. |
| ఏడవరోజు | – | పగలు సూర్య ప్రభవాహనం, ఉద్యానవన విహారం – రాత్రి చంద్రప్రభవాహనం. |
| ఎనిమిదవరోజు | – | పగలు నానాలంకారాల రథోత్సవం – రాత్రి దేవ అశ్వం వాహన సేవ. |
| తొమ్మిదో రోజు | – | పగలు పల్లకీ ఉత్సవం – స్వామి పుష్కరిణిలో చక్రస్నానం రాత్రి ధ్వజా రోహణోత్సవం. |

శ్రవణా నక్షత్రమే వేంకటనారాయణుడు వెలసిన నక్షత్రం కనుక, ఆశ్వయుజ నవమి శ్రవణాయుక్తమైనది కనుక, ఆరోజు వరకు బ్రహ్మోత్సవాలు చేస్తారు.

"నారాయణ పరబ్రహ్మ" – "సబ్రహ్మస్స శివస్సహరిః" – వేదవేద్య పరతత్త్వం.

❊ ❊ ❊

# పుణ్యక్షేత్రాలు - మహిమలు
# త్రిలింగములు (ఆంధ్రప్రదేశ్)

**1. శ్రీశైలం – కర్నూలు జిల్లా**

దక్షిణ కాశీగా పేరు పొందినది. ఆది శంకరాచార్యులు తపస్సు చేసి, కనకధారా స్తోత్రం ప్రవచించారు. శిఖర దర్శనం ప్రత్యేకత.

**2. ద్రాక్షారామం – తూర్పుగోదావరి జిల్లా**

దేవతలు నిర్మించిన దేవాలయం. సూర్యరశ్మిచే. స్వయంభూ పంచారామాలలో ఇదొకటి. అష్టాదశ శక్తి పీఠములలో ఇదొకటి. మాణిక్యాంబా అమ్మవారు.

**3. కాళేశ్వరం – వరంగల్ జిల్లా**

దర్శించిన మాత్రముచే మోక్షప్రాప్తి. గోదావరి తీరం. త్రిలింగదేశము.

## పంచారామములు

దితీదేవి కుమారుడు వజ్రాంగుడు. వజ్రాంగ, వరాంగి దంపతులకు బ్రహ్మ వరము వలన తారకుడు ఉద్భవించాడు. తారకుడు తపస్సు మహిమవలన పార్థివ లింగము కంఠమున ఉన్నంతవరకూ ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. ఈ దుష్ట తారకుని సంహారార్థము శివ పార్వతుల వివాహము జరిగినది. దేవసేనాని అయిన కుమారస్వామి ఆగ్నేయాస్త్రమును ప్రయోగించి తారకాసురుని మెడలోని లింగమును ఐదు ఖండములు చేసి వెంటనే వారిపై దేవాలయములు నిర్మింపజేసెను.

1. అమరారామము – గుంటూరు జిల్లా అమరావతిలో ఉన్నది. ఇంద్రప్రతిష్ఠం పొడవైన లింగము. 108 శివలింగములున్నవి. కృష్ణానదీ తీరము – శక్తి పీఠము – ఏకాదశ రుద్రాభిషేకము ప్రత్యేకత.
2. ద్రాక్షారామము – తూర్పుగోదావరి జిల్లా దక్షప్రజాపతి.
3. కుమారారామము – తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట.

   దీనినే భీమారామము, స్కందారామము అని కూడా వ్యవహరిస్తారు. శ్రీనాథుడు వర్ణించిన దేవాలయము. ద్రాక్షారామము, భీమారామము ఆలయాలకు పోలికలున్నవి.

4. క్షీరారామము – పశ్చిమగోదావరి జిల్లా – పాలకొల్లు.

శ్రీరామునిచే పాల (క్షీర) కొలను ప్రక్కన ప్రతిష్ఠించబడిన లింగము.

5. సోమారామము – పశ్చిమగోదావరి జిల్లా – భీమవరం – గునుపూడి.

## పంచభూత లింగాలు

1. **పృథ్వీలింగము (క్షితి లింగము):** తమిళనాడులోని కంచిలో ఉన్నది. ఏకాంబరేశ్వర ఆలయము గోపురం అతిపెద్దది. ఆలయములోని అతి పురాతన మామిడి వృక్షము అతి మహిమ గలది.

2. **ఆకాశ లింగము (శూన్య లింగము) :** తమిళనాడులోని చిదంబర క్షేత్రము.

3. **ఆపః లింగము (జల లింగము) :** తమిళనాడులోని తిరుచ్చిలో ఉన్నది. జంబుకేశ్వరం. క్రింది భాగమున ఎల్లవేళలా నీరు ఊరుతూ ఉంటుంది.

4. **తేజో లింగము (అగ్ని లింగము) :** తమిళనాడులోని తిరువన్నామలై అరుణాచలం. రమణమహర్షి ఆశ్రమం.

5. **వాయు లింగము :** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి క్షేత్రము. అతిపెద్ద క్షేత్రము. దక్షిణ కైలాసము అని వ్యవహరిస్తారు. సత్యమహోభాస్కర, సద్యోముక్తి క్షేత్రము. శివానందైక నిలయము.

## శివుని అష్టమూర్తులు

1. పృథ్వీలింగము
2. ఆకాశ లింగము
3. ఆపః లింగము
4. తేజో లింగము
5. వాయు లింగము
6. పురుషలింగము : నేపాల్‌లోని పశుపతి నాథ్
7. సూర్యలింగము : ఒరిస్సాలోని కోణార్క్
8. చంద్రలింగం : తూర్పుబెంగాల్ – చిట్టగాంగ్‌కు 60 కి.మీ దూరంలో.

## శక్తిత్రయం

1. మహాలక్ష్మి – మహారాష్ట్ర – కొల్హాపూర్. పూణేనుంచి గోవా వెళ్ళే మార్గములో ఉన్నది.
2. మహాకాళి – మధ్యప్రదేశ్ – ఉజ్జయినీ నగరం. అష్టాదశశక్తి పీఠము, ద్వాదశలింగక్షేత్రాలలో ఒకటి. శ్రీశైలం క్షేత్రమువలె.
3. మహా సరస్వతి – ఆంధ్రప్రదేశ్‌లోని బాసర – వ్యాసపురి వ్యాసర్ – బాసర్ అయినది.

## అక్షిత్రయం

1. మీనాక్షి – తమిళనాడులోని మధురా నగరము. ప్రతి నెల మొదటి తేదీ నాడు బంగారు రథోత్సవం.
2. కామాక్షి – తమిళనాడులోని కంచి. కంచి పీఠాధిపతుల ఆస్థానము.
3. విశాలాక్షి – ఉత్తరప్రదేశ్‌లోని కాశీ క్షేత్రము.

## అంబాత్రయం

1. మూకాంబిక – పడమటి కనుమలలోని కొల్లూరు గ్రామము వెస్టర్న్ ఘాట్స్. మూకాసురుడు అనే రాక్షసుడిని చంపిన ప్రదేశము. మూకాంబికా అమ్మవారు. దుర్గ, మహాలక్ష్మి అవతారము. అమ్మవారు ఆదిశంకరరాచార్యులవారి ముందు ప్రత్యక్షమైనట్లు కథ.
2. జ్ఞానప్రసూనాంబ – శ్రీకాళహస్తి. ఆది శంకరాచార్యులవారు శ్రీ చక్రాన్ని స్థాపించియున్నారు.
3. భ్రమరాంబ – శ్రీశైలము. ఇక్కడ విశేషమేమనగా ఏడాదికి రెండు కల్యాణాలు జరుగుతాయి. శివరాత్రికి భ్రమరాంబతోను సంక్రాంతికి పార్వతీదేవితోను.

## పుణ్యక్షేత్రాలు

**శక్తిపీఠాలు :**

అష్టాదశ శక్తి పీఠాలు – 18

సతీదేవి శరీరభాగాలు పడిన

చోట్ల వెలసిన మహాశక్తి పీఠాలు – 51–52–53

ఉపశక్తి పీఠాలు – 108

గమనిక : (1) అష్టాదశ శక్తి పీఠాలకు, సతీదేవి శరీర భాగాలు పడిన మహాశక్తి పీఠాలకు, ఉపశక్తి పీఠాలకు తేడా తెలియడం లేదు.

(2) వ్యాసమహర్షి, జనమే జయునికి చెప్పిన సంస్కృత శ్లోకాలు మినహా ఇతర ఆధారాలు లేవు.

**శైవ క్షేత్రాలు**

శివుని అష్టోత్తర శత దివ్య ఆలయములు - 108

దేశంలోని పవిత్రశైవ స్థలాలు - 274

(తమిళములోని పెరియపురాణం ఆధారంగా)

## అష్టాదశక్తి పీఠాలు

### హ్రీం

| | | | |
|---|---|---|---|
| 1. | లంకాయాం శాంకరీదేవీ | : | ఆలయమున్న దాఖలాలు ఎక్కడా కానరావు |
| 2. | కామాక్షీ కంచికాపురీ | : | ఆదిశంకర స్థాపితం |
| 3. | ప్రద్యుమ్నే శృంఖలాదేవి | : | పశ్చిమబెంగాల్ హుగ్లీజిల్లా పాండువా ప్రాంతం. ఆలయము మహ్మదీయుల విధ్వంసంలో కనుమరుగైనది. |
| 4. | చాముండా క్రౌంచపట్టణే | : | మైసూర్ నగరంలో ఉన్నది. దేవీ నవరాత్రులలో ఉత్సవాలు మహావైభవంగా జరుగుతాయి. |
| 5. | అలంపురీ జోగులాంబ | : | కర్నూల్ పట్టణానికి 40 మైళ్ళ దూరంలో అలంపురం గ్రామంలో ఉన్నది. ఇది కృష్ణా, తుంగభద్రానదుల సంగమ స్థానం. తుంగానదిని విష్ణు అంశగాను, భద్రానదిని శైవాంశగాను తలుస్తారు. గుడిగోడలో రససిద్ధి వినాయక విగ్రహం కలదు. సప్త మాతృకల విగ్రహములు కూడా గలవు. |
| 6. | శ్రీశైలే భ్రమరాంబికా | : | ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీశైలము. ఇది అంబత్రయములో ఒకటి. |
| 7. | కొల్హాపురీ మహాలక్ష్మీ | : | మహారాష్ట్ర. ఇది శక్తిత్రయములో ఒకటి కూడా. |
| 8. | మాహుర్యే ఏకవీరికా (రేణుకామాత) | : | మహారాష్ట్రలోని మాహోర్ గ్రామము నందుగలదు. నాందేడ్ నుంచి 120 కి.మీ అమ్మవారి విగ్రహము పెద్దతల మాత్రమే గంధ సింధూరములతో కలిసి నిండి ఎర్రగా కనిపించు భీకర స్వరూపము. మూడు కొండ శిఖరాలు– ఒకటి అమ్మవారు, రెండు దత్తాత్రేయ స్వామి, మూడు అనసూయ అత్రి మహర్షి. ఈ క్షేత్రాన్ని శ్రీ క్షేత్రమని పిలుస్తారు. |

| | | | |
|---|---|---|---|
| | | | దత్తాత్రేయుని జన్మక్షేత్రముగా, రేణుకామాతను దత్తాత్రేయుని తల్లిగా, జమదగ్ని మహర్షి భార్యగా, పరశురాముని తల్లిగా పిలుస్తారు. |
| 9. | పీఠాకాయాం పురుహూతికా | : | ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురం. 2002 సంII ఫిబ్రవరినెలలో పునః ప్రతిష్ఠ జరిగినది. ఇది దత్తాత్రేయ క్షేత్రంగా కూడా<br><br>అయితే, ఈ పునః ప్రతిష్ఠకు పూర్వం అమ్మవారి విగ్రహం కనపడటం లేదు. భీకరరూపంలో ఉన్న అమ్మవారి విగ్రహం ఏనాడో భూస్థాపితం అయినట్లు స్థానికులు చెబుతారు. మూడు ఆలయాలు– కుక్కుటేశ్వర స్వామి, ఆలయం గర్భగుడిలో రాజ్యలక్ష్మీదేవి, దూరంగా చిన్నగుడిలో సుబ్రమణ్యేశ్వరస్వామి. ఇది పాతబస్ స్టాండు ఎదురుగా ఉన్న సందులో నాపరాయిపై చెక్కబడిన విగ్రహం.<br><br>దీనికి పాదగయక్షేత్రమనే పేరు ఉంది. |
| 10. | ఉజ్జయిన్యాం మహాకాళీ | : | మధ్యప్రదేశ్ ఉజ్జయైన్. ఇది శక్తిత్రయములో ఒకటి |
| 11. | ఓఢ్యే గిరిజాదేవి | : | ఒరిస్సా రాష్ట్రం. కటక్ నుంచి బస్సు సదుపాయంగలదు. వైతరణి నదీ తీరం. పితృదేవతలకు పిండప్రదానాలు. |
| 12. | మాణిక్యా దక్షావాటికా | : | ద్రాక్షారామం త్రిలింగాలలో ఒకటి, పంచారామాలలో ఒకటి. |
| 13. | కామరూపీ హరిక్షేత్రే (కామాఖ్యాదేవి) | : | ఇది గౌహతీ నగరానికి 8 కి.మీ. దూరంలో నీలాం చలకొండపై ఉన్నది. ఇది బ్రహ్మపుత్రా నదీతీరం. సతీదేవి యొక్క 'యోని' భాగము పడినచోటు. కామదేవ, రతీదేవుల దేవాలయములు నిర్మించినచోటు. శివుడు తన మూడో కన్ను తెరచి మన్మథుని మసి చేసిన చోటు. 7 గురు అమ్మవార్లు, 5 శివస్వాములు కూడా వెలసిన చోటు అమ్మవారి 'యోనిభాగం' రాతిపై ముద్రవేయబడి పూజలను అందుకొనుచున్నది. ఇది ఎప్పుడూ తడిగా ఉండి, నీరు ఊరుతూ ఉంటుంది. |
| 14. | ప్రయాగే మాధవేశ్వరి | : | అలహాబాద్‌లోని ప్రయాగ. త్రివేణీ సంగమము |
| 15. | జ్వాలాయాం వైష్ణవీదేవీ | : | జమ్మూ,కాశ్మీరు రాష్ట్రం. రాత్ర నుంచి 14 కి.మీ. 5,800 ఎత్తున ఉన్నది. త్రికూట పర్వతం. బాణ గంగ నుంచి వైష్ణవీదేవికి కాలి నడకన, గుఱ్ఱముల మీద వెళ్ళెదరు. |

| | | |
|---|---|---|
| 16. గయా మాంగళ్య గౌరికా | : | బీహార్ రాష్ట్రం. పాట్నా నుంచి 73 కి.మీ. శాశ్వత కైవల్య ప్రాప్తి కొరకు పితృదేవతలకు పిండప్రదానాలు చేస్తారు. కాశీక్షేత్రములో వలె శాక, ఫల వర్జనము విశేషము. |
| 17. వారణాస్యాం విశాలాక్షీ | : | కాశీక్షేత్రం సప్తమోక్షదాయక పురాలలో ఒకటి. |
| 18. కాశ్మీరేతు సరస్వతీ | : | కాశ్మీరు. ప్రస్తుతం ఆలయం కనబడుట లేదు ఆది శంకరచార్యుల వారు, అమ్మవారిని (సువర్ణ శారదాదేవిని) శృంగేరిలో ప్రతిష్ఠించిరి. |

## శ్రీచక్రము ఉన్న దేవాలయములు

1. అన్నవరం (మహానారాయణమంత్రం)
2. విజయవాడ కనకదుర్గ (శ్రీశంకర భగవత్పాదులు)
3. కాళహస్తి
4. పుష్పగిరి (కడపజిల్లా) ఆదిశంకరాచార్య ప్రతిష్ఠ
5. శ్రీశైలం
6. కొల్హాపూర్
7. కంచి
8. మహానంది
9. శ్రీరంగం
10. జంబుకేశ్వరం
11. తిరుమల (శంకరాచార్య)
12. శృంగేరి
13. కోటప్పకొండ
14. మాంగాడు (Near Chennai)
15. త్రిపురాంతకం
16. పూరి
17. అహోబిలం

## నవగ్రహాలు- నవధాన్యాలు- నవరత్నాలు

1. సూర్యుడు – గోధుమలు – కెంపు
2. చంద్రుడు – బియ్యం – ముత్యం
3. అంగారకుడు – కందులు – పగడము
4. బుధుడు – పెసలు – మరకతం
5. బృహస్పతి – శనగలు – పుష్యరాగం
6. శుక్రుడు – బొబ్బర్లు – వజ్రం
7. శని – నువ్వులు – నీలం
8. రాహువు – మినుములు – గోమేధికం
9. కేతువు – ఉలవలు – వైడూర్యం

## నవ - నవభక్తి మార్గాలు

1. శ్రవణ భక్తి
2. కీర్తన భక్తి
3. స్మరణ భక్తి
4. సేహ భక్తి
5. అర్చన భక్తి
6. పాదసేవన భక్తి
7. ఆత్మనివేదన భక్తి
8. అనురాగ భక్తి
9. ఆదరణ భక్తి

## నవరసాలు (శివుని నవరసాలు)

1. శృంగార
2. వీర
3. భీభత్స
4. అద్భుత
5. భయానక
6. రౌద్ర
7. కరుణ
8. హాస్య
9. శాంత

## నవనందులు

1. ప్రథమనంది
2. నాగనంది
3. సోమనంది
4. సూర్యనంది
5. శివనంది
6. విష్ణునంది
7. వినాయకనంది
8. గరుడనంది
9. మహానంది.

## పంచకోశాలు

| | | | |
|---|---|---|---|
| 1. | అన్నమయకోశం | – | స్థూలశరీరం |
| 2. | ప్రాణమయకోశం | – | సూక్ష్మశరీరం |
| 3. | మనోమయకోశం | – | సూక్ష్మశరీరం |
| 4. | విజ్ఞానమయ కోశం | – | సూక్ష్మశరీరం |
| 5. | ఆనందమయకోశం | – | కారణ శరీరం |

## పంచముఖ ఆంజనేయస్వామి

1. కపి ముఖం
2. నారసింహ ముఖం
3. వీర గరుడ ముఖం
4. సూకరం ముఖం
5. హయగ్రీవ ముఖం

## దశావతారాలు

ఆంధ్రప్రదేశ్‌లోగల కొన్ని ముఖ్యదేవాలయాలు :

| | | | |
|---|---|---|---|
| 1. | మత్స్యావతారము | : | కాళేశ్వరము – ముక్తేశ్వరుని ఆలయములో సిమెంటుతో చేయబడినది. |
| | | | నాగులాపురం– వేదనారాయణస్వామి వారి ఆలయం. (ఇతరత్రా హరిద్వార్, కాంచీపురం) |
| 2. | కూర్మావతారము | : | శ్రీకూర్మం– శ్రీకాకుళం నుంచి 14 మైళ్ళు |
| 3. | వరాహావతారము | : | సింహాచలం |
| | | | తిరుపతి |
| | | | నాగులాపురం – వేదనారాయణస్వామి వారి మూడోప్రాకారంలో శ్రీలక్ష్మీ నరసింహస్వామి, భూవరాహస్వామి మూర్తులున్నాయి సూర్యపూజ, వినాయకుడు ద్వారపాలకుడు. |
| 4. | నరసింహావతారం | : | అంతర్వేది – (యజ్ఞవేది నారసింహుడు) |
| | | | ఉదయగిరి – నెల్లూరికి 7 మైళ్ళు– స్వామివారి ఉగ్ర నరసింహమూర్తి |
| | | | భీమునిపట్నం – నారసింహకొండ |

యాదగిరిగుట్ట - సర్వబాధలు తొలగించేక్షేత్రముగా ప్రసిద్ధి.

అహోబిలం - నంద్యాల - ఆళ్ళగడ్డ దగ్గర

ఆగిరిపల్లి - కృష్ణాజిల్లా

వేదాద్రి - జగ్గయ్య పేటకు 15 కి॥మీ

కాళేశ్వరం

కదిరి

మంగళగిరి

సింగరాయకొండ

వరంగల్ - భద్రకాళి వెలసిన కొండపై

మెట్టుపల్లి- గుహలలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి

మెదక్

సికింద్రాబాద్ - నాలాబజారు, నాచరం

నాచారం

నంద్యాల

భద్రాచలం

ధర్మపురి

సింహాచలం

జొన్నవాడ

(దాదాపు 60 క్షేత్రాలు దేశంలో ఉంటే, ఎక్కువభాగం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. దుష్టపీడలను తొలగించు స్వామిగా, మానసిక వ్యాధులను అరికట్టుస్వామిగా ప్రతీక

5. వామనావతారం : అలంపురం (ఇతరత్రా- కంచి, మధుర, మహాబలిపురం మొదలగు)

6. శ్రీరామావతారం : భద్రాచలం

ఒంటిమీట్ట- కడపదగ్గర. బమ్మెర పోతనామాత్యుడు భాగవతాన్ని తెనిగించి అంకితమిచ్చిన దేవాలయం. శ్రీకోదండ రామస్వామి (సీతా, లక్ష్మణ ఆంజనేయసమేత)

7. శ్రీ కృష్ణావతారం :

8. శ్రీబుద్ధావతారం : హుస్సేన్‌సాగర్

9. కలికావతారం :

## దర్శనీయక్షేత్రాలు

- పుష్పగిరి– కడపకు 15 కి॥మీ॥ దూరంలో ఉన్నది. పంచనదుల సంగమ స్థానం 1) పాపఘ్ని 2) కుముద్వతి 3) వల్కల 4) మాండలి 5) పినాకిని. ఇక్కడ ఆది శంకరాచార్యులవారు కైలాసము నుంచి తెచ్చిన శివలింగము ప్రతిష్ఠ చేసారు.
- మంత్రాలయం –రాఘవేంద్రస్వామివారు, భక్త ప్రహ్లాద, పంచముఖ ఆంజనేయ స్వామివారి అవతారముగా భావిస్తారు.
- దత్తక్షేత్రాలు

## రుద్రాక్ష స్వరూపముల- ధారణ

రుద్రాక్ష గోళాకారము కలిగిన ఫలము యొక్క విత్తనము. ఇది సర్వదేవతలకు ప్రియమైనది. రుద్రాక్షకు ఒకవైపు నుండి రెండో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధరకాలుగా పేర్కొనబడినాయి.

రుద్రాక్ష మహిమ, ప్రభావము, గుణములు వాటి ముఖ సంఖ్య ఆధారంగా తెలుపుతూ, ఒక్కొక్క తరహా రుద్రాక్షను ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను. ఒక్కొక్క అద్భుత గుణం ఉన్నట్లు మనపురాణ గ్రంథాలు తెలియజేస్తున్నాయి.

**ఏకముఖ రుద్రాక్ష**

ఒకే ముఖముగల రుద్రాక్ష ఏకముఖరుద్రాక్ష. దీనికి ఒకేఒక ధార ఉంటుంది. ఏకముఖ రుద్రాక్షసాక్షాత్తు పరమశివుని ప్రతిరూపము. దీని శక్తిని వర్ణింప సాధ్యముకాదు. సాక్షాత్తు శివుని స్వరూపానికి ప్రతీక, కానీ, దీనిని ధరించిన వారికి, కలిగియున్నవారికి ఏ విషయములోను కొరత ఉండదు. భక్తి, ముక్తి రెండూ పొందవచ్చును. వ్యక్తి వికాసం, జ్ఞాన సమృద్ధి, సంపద సమకూరుతాయి. బ్రహ్మహత్యాది పాతకములు దూరమగును. సర్వ ఉపద్రవములు తొలిగిపోయి సర్వమనోవాంఛలు తీరును. శారీరక, మానసిక రోగములన్నింటి నుండి విముక్తి కలిగించును. పదోన్నతి, సంఘములో పేరు ప్రతిష్ఠలు ఇనుమడింపజేయును. ఇది పూజింపబడు గృహము లక్ష్మీనివాసము.

**ద్విముఖ రుద్రాక్ష**

ఇది రెండు ముఖములుగల రుద్రాక్ష. దీనికి రెండు ధారలుంటాయి. ఇది అర్ధనారీశ్వర స్వరూపానికి సంకేతం. శివ భక్తులుకు ఈ రుద్రాక్ష ధరించుట చాలా అనుకూలమైనది. చెడుకోర్కెలు నశించి మనస్సుకు ఏకాగ్రత, మానసిక శాంతి, తత్త్వజ్ఞానము లభించును. సర్వపాపహరణముగావించి, మోక్షము, వైభవము కలుగజేయును.

**త్రిముఖ రుద్రాక్ష**

ఇది మూడు ముఖములుగల రుద్రాక్ష. దీనికి మూడు ధారలుంటాయి. ఇది బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల స్వరూపము. దీనిని ధరించుటవలన మృత్యు భయముండదు. ఇష్టదేవతలకు ప్రీతిపాత్రులగుదురు.

**చతుర్ముఖ రుద్రాక్ష**

నాల్గుముఖాలు, నాల్గుధారలు. ఇది బ్రహ్మదేవుని స్వరూపము. దీని ధారణవలన బ్రహ్మదేవుని కృపకు పాత్రులగుదురు. దీనిని కుడిచేతికిగాని, శిఖయందుగాని ధరించవలెనని అగ్ని పురాణము చెప్పుచున్నది. దీనిని ధరించినచో, గ్రహణశక్తి బాగా పెరుగును. మానసిక రుగ్మతలు తగ్గించును, విద్యార్థులకు బాగా ఉపయోగపడును.

**పంచముఖ రుద్రాక్ష**

అయిదుముఖాలు, అయిదుధారలు. ఇది శివుడి స్వరూపముగా భావించే కాలాగ్నిరుద్రుడు. ఇది పంచభూతముల రూపము. దీనిని ధరించినవారు శివుని కృప పరిపూర్ణముగా పొందగలరు.

**షణ్ముఖరుద్రాక్ష**

ఆరు ముఖములు, ఆరుధారలు. ఇది స్కందునితో సమానము. ఇది కార్తికేయ (కుమారస్వామి) స్వరూపము. దీనిని ధరించిన బ్రహ్మహత్యా పాతకములు దూరమగును. సర్వ సుఖములు ప్రాప్తించును. టి.బి. రక్తకపోటు ఆస్మా, గ్యాస్ ట్రబుల్ వంటి జబ్బుల నుండి కాపాడబడుదురు. జ్ఞానాభివృద్ధి, వ్యాపారాభివృద్ధి కలుగును. విద్యార్థులకు చాలా ఉత్తమమైనది.

**సప్తముఖరుద్రాక్ష**

ఏడు ముఖములు, ఏడుధారలు. ఇది లక్ష్మీ స్వరూపమనియు, సప్తరుషుల స్వరూపమని జెప్పబడినది. ధరించినవారికి లక్ష్మీకటాక్షము, వ్యాపార ఉద్యోగాలలో ఉన్నతస్థానము లభించును.

**అష్టముఖరుద్రాక్ష**

ఎనిమిది ముఖములు, ఎనిమిది ధారలు. ఇది ప్రమథ గుణాధిపతి విఘ్నేశ్వరుని స్వరూపము. తలపెట్టిన కార్యములు నిర్విఘ్నముగా జరుగును. సకలకార్య సఫలత శక్తి సామర్థ్యములు, బుద్ధి పెంపొందును.

**నవముఖరుద్రాక్ష**

తొమ్మిది ముఖములు, తొమ్మిది ధారలు. ఇది దుర్గా స్వరూపమునకు ప్రతీక. ఇది అరుదుగా లభించే రుద్రాక్ష. మానసిక రుగ్మతలు తొలగి ఆత్మబలము కలుగును. మృత్యు భయముపోయి స్వరసుఖములు కలుగును. ఈ రుద్రాక్ష అత్యంత ఫలదాయకము, శుభప్రదము.

**త్రయోదశముఖ రుద్రాక్ష**

పదమూడు ముఖములు, పదమూడు ధారలు. ఇది రుద్రాక్ష దేవతలరాజైన ఇంద్రుని స్వరూపానికి ప్రతీక. దేవతల కృపాకటాక్షములతో కోరికలు ఫలించును.

**చతుర్దశముఖ రుద్రాక్ష**

14ముఖములు, 14 ధారలు. ఇది పరమశివుని స్వరూపానికి ప్రతీక ఉపనిషత్తులలో ఇది శివుని నేత్రముగా చెప్పబడినది. ఐది కూడా అరుదుగా లభించే రుద్రాక్ష. కష్టములురావు. పాపాలు వెంటనే పోవును. అన్ని రకములవ్యాధులు వెంటనే శాంతించును. ఆరోగ్యం ప్రాప్తించును. భక్తి ప్రేమ, దయాగుణములు పెంపొందును.

ఇది ఏకముఖరుద్రాక్షవలె పవిత్రమైనది.

### గౌరి శంకరరుద్రాక్ష

రెండు రుద్రాక్షలు సహజ కృతిలో జంటగా కలిసి (అతుక్కుని)ఉంటే దానిని గౌరీశంకర రుద్రాక్ష అంటారు. ఇది ఆది దంపతులైన పార్వతీపరమేశ్వరుల స్వరూపానికి ప్రతీక. శక్తిమంతమైనది. ఇది ఏకముఖ రుద్రాక్ష లోటును తీర్చగల రుద్రాక్ష ఇంటిలో పూజా మందిరము, ధనముండే పెట్టెలో ఉంచిన లాభములు కలుగును దీనిని కలిగిన గృహము సుఖ సంతోషములతో విరాజిల్లును.

## ఆధ్యాత్మిక స్ఫూర్తి- కొన్ని సత్యాలు

- మనలను ఆనందపరిచేది మనమెదడు –ఇతరులను ఆనంద పరిచేది మన హృదయం.
- జీవాత్మ, పరమాత్మల కలయికే యోగము.
- ఆశ, నిరాశల కలయికే జీవితం.
- లోపాలు లేని మానవుడు ఉండడు, తక్కువ లోపాలున్న వాడు ఉత్తముడు.
- కష్టపడి పని చెయ్యడమే, భగవంతునికి శరీరము చేసే ప్రార్థన.
- ఆధ్యాత్మిక క్షేత్రంలో సోమరులకు చోటుండదు.
- ఉత్తమమైన ఔషధం– విశ్రాంతి, మౌనం, ఉపవాసం.
- సుఖానికి ఒకటే మార్గం. ఏది జరిగినా దైవం చేశాడనుకోవడమే.
- భక్తులు విగ్రహాలలో, లోభులు ఆత్మలో, జ్ఞానులు సర్వత్రా భగవవంతుని గాంచగలరు.
- శివకేశవులకు, లక్ష్మీపార్వతులకు భేదము లేదు.
- కాశీలో పూజ, సేతువు వద్ద స్నానము, భూప్రదక్షిణము వలన కలుగు పుణ్యఫలము కన్న తల్లికి మనస్ఫూర్తిగా నమస్కరిస్తే కలుగుతుంది.
- శక్తి స్వరూపమైన మానవ శరీరంలో షట్ (6) చక్రాలున్నాయి. రోజుకి 21,600 సార్లు శ్వాస విడుచుట జరుగుతుంది.
- నేను స్త్రీనికాను, పురుషునికాను– శక్తి ఉవాచ :
- మొట్ట మొదట పూజించవలసినది శక్తి– తర్వాత ఇతర విగ్రహాలు (విష్ణు, మహేశ్వర, గణనాథ వగైరాలో) తర్వాతయంత్రాలు (చక్రాలు) ఆ తర్వాత వృక్షాలువగైరా, యంత్రాలు దేవతల శరీరాలు, మంత్రాలు ఆత్మలు.
- ముగ్గురు అయ్యల స్వరూపం– దీపజ్యోతి

  నీలకాంతి – విష్ణువుకు

  ధవళకాంతి – శివునికి

స్వర్ణకాంతి – బ్రహ్మకు నిదర్శనాలు.

- పంచోపచారాలు– 1) గంధ 2) పుష్ప 3) ధూప 4) దీప 5) నైవేద్యం
- మానవునికి ఇవ్వబడిన జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు భగవంతుని ఉపచారములకే.
- మోక్షసాధనాలు– నాల్గు గకారాలు

1) గాయత్రీ మంత్ర పఠనం 2) గంగా స్నానం 3) గీతాధ్యయనం 4) గోవిందనామస్తుతి.

- మనకు పూజనీయమైనవి 1) తులసి 2) శంఖం 3) సాలగ్రామం 4) గోవు 5) గంగ
- శివలింగములో మూడు భాగాలున్నవి–

అడుగుభాగం – బ్రహ్మపీఠము

మధ్యభాగం – విష్ణుపీఠము

శిరోభాగం – శివపీఠము

- త్రిమాతలు

సత్యస్వరూపిణియైన సరస్వతి – తెలుపు

రజోరూపిణియైన లక్ష్మి – ఎరుపు

తమోగుణాత్మకమైన పార్వతి – నలుపు

- శ్రీ సత్యనారాయణ స్వామివారు– మహా విష్ణువు, మహాశివుని ప్రతిస్వరూపము సత్యానికి ఆలవాలం
- 108 సంఖ్య 1 సంఖ్య అద్వితీయ పరబ్రహ్మకు
  0 సున్న మాయకు
  8 సంఖ్య అష్టప్రకృతులకు సూచకము.
- నవగ్రహాలకు– 7 రోజులు అధికంగా రాహువు (ఆదివారం) కేతువు (సోమవారం) 9 గ్రహాలకు నవధాన్యాలు, 9 రంగుల జాకెట్లు, పటిక బెల్లం, కొబ్బరికాయలు దీపారాధన.
- కాశీ, కంచి, రామేశ్వరం శివునికి మూడు కండ్లు.
- వినాయకుని భార్యలైన సిద్ధి, బుద్ధి, బ్రహ్మదేవునికుమార్తెలు.
- వాలి, సుగ్రీవులు ఇంద్రునివలన అహల్యకు పుట్టినవారు.
- శక్తికన్న, భక్తిమిన్న అన్నసూక్తిని సార్థకము చేసినవాడు– హనుమంతుడు.
- హనుమంతుని భార్యపేరు సువర్చల, వాహనం ఒంటె.

- పూజార్హతగల చెట్లు 1) తులసి 20 రావి, వేపకలిసి ఉన్న వృక్షము.
- కాశీ, గయాక్షేత్రాలలో అత్యంత ప్రీతిపాత్రమైన, శాక, ఫల వర్జితము వాంచితము, ఆరోగ్యరీత్యా.
- వివాహం ఒకసారి ధర్మం, రెండోసారి అవివేకం, మూడోసారి ఉన్మాదం.
- నవరాత్రులు రెండువిధాలు– వసంతనవరాత్రులు– శరన్నవరాత్రులు.


  ఆశ్వయుజ మాసంలో శుక్లపాడ్యమి నుండి దశమి వరకు "దసరా" పండుగ– దేవీనవరాత్రులు శరన్నవరాత్రులు అంటారు. దుర్గాసప్తశతిని పారాయణం చేస్తారు.
- కరస్పర్శ– మంత్ర జపం, పూజ చేసేటప్పుడు కరన్యాసం, అంగన్యాసం చేస్తాము. అంటే మంత్ర శక్తిని శరీరంలో ప్రసరింపజేయడానికి ముందుగా, చేతిలో ఉన్న ప్రతి వ్రేలితోను, కరతలం (అరచేతుల)లోను ముందు శక్తిని 'న్యాసం" (ఉంచడం)చేస్తాం. ఆ చేతి స్పర్శతో శరీరమంతా మంత్రశక్తి న్యాసం చేస్తాం. హస్తం సాధనం. దేవతర్పణం, పితృతర్పణం, ఋషి తర్పణం హస్తంద్వారా జరుగుతుంది. గురువు, మహాత్ములు, తల్లితండ్రులు, పెద్దలు శిరస్సుపై కరాన్ని ఉంచి "శక్తిపాతం' ద్వారా అనుగ్రహిస్తారు. విశేషమేమి అంటే– హస్తానికి ఉన్న ఐదు వ్రేళ్ళూ పంచభూతాలకు ప్రతీకలు. ఆ వేళ్ళలో ' లం పృథివీ తత్త్వార్మనే" మొదలైన మంత్రాలలో దేవతలకు పంచపూజలు చేయడం ఆచారం. భగవత్ శక్తి ప్రసరణకు స్థాన భూతంగా ఉన్నది కనుకునే "హస్తాన్ని" భగవాన్ అన్నారు.అంతేకాక దాని స్పర్శ "శివం" కర మౌతుందనీ "శివాభిమర్శనః" అని వేదనవచనం. విదేశస్థులు– "Healing Touch" అనే పేరిట ఈ భావననే అనుసరిస్తున్నారు.

❊❊❊

## Golden - Facts

1. May we see the strength of the self and weakness of the mind through, patient, unbiased self observation
2. All that I am seeing is nothing but HIM in another form
3. The busiest factory in the world is our mind. It produces countless thoughts in a day; this factory is in charge of two most obedient foremen. Mr. Triumph and Mr. defeat. Mr. Triumph specializes in finding reasons. Why we are qualified to realize Truth. Mr. Defeat is an expert in discovering reasons why we can't. Our joy and sorrow entirely depend on whom we signed every waking element of our life to take charge of the Mental Factory."
4. Action without vision creates division, vision without action is mere imagination, but when vision is combined with action, it creates transformation.'
5. God does not see our ability or inability. He sees only our availability. The essences of teaching is to see life as a whole and to live a complete and full life for which our own effort is also needed.

# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY



**SCCL - An Engine of Economic Growth**

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

**Our Technology-OpenCast**

Surface Miner | Dragline | Shovel&Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

**Operation Profile**

16Mines | Coal:39.92 milliontonnes;OB:170million cubicmetres | StrippingRatio: upto1:6 | Gradientsoperated:upto 180 | Depthsoperated:170m | Depths Planned:400m

**Our Technology-Underground**

Conventional Mining | Side Discharge Loader | LoadHaulDumper |

Road Header | Longwall | Blasting Gallery | ContinuousMiner

**Operation Profile**

32 Mines | Coal: 10.55 million tones | Depths operated:400m | DepthsPlanned:650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely backfilling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 5600Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of minesites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rockfill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species




- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**

(A Government Company)

Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni


SOUTH INDIA'S ADVANCED TECHNOLOGY IN BOPP BAGS
LORVEN
One step for all packaging solutions
Impress with Our Impressions
▶ Printed Flexible Laminated Films & Pouches
▶ Printed Bopp Laminated Bags & PP Woven Sacks
▶ Printed Non Woven Bags & Spunsack Bags (Our Patent Product)
▶ Printed Pet Poly Woven Sack Bags & Paper Sack Bags
Our Products Suitable for :
Seeds, Fertilizers,
Pesticides, Rice, Pulses,
Flour, Spices, Cement,
Pet, Tea, Shopping etc..
LORVEN FLEX AND SACK INDIA PVT. LTD.
LORVEN FLEX AND SACK INDIA PRIVATE LIMITED.
Sy.No. 23/4, Gundlapochampalli Village, Medchal Mandal, Ranga Reddy Dist, Hyderabad-501 401. A.P.
Cell : +91 98850 94071, 98661 33487. E-mail : niteshscp@gmail.com, sunil_textiles@yahoo.com.


NEER
INTERACTIVES
Move.. Minds.. Advance Business...
Corporate Profile
www.neerinteractives.com




*With Best Compliments From*

# SPAL Pvt. Limited

## Is located in Biotech Park Phase It Shameerpet


This plant is used for the manufacturing of cytotoxic / anticancer oral solid dosages and Injections. The facility is built as per the norms of USFDA/ MHRA/ WHO Geneva norms.

**SPAL** Quality Policy is to provide assurance and satisfy the customer expectations by offering consistent quality product through cGMP to achieve global leadership.

Quality Policy is to have commitment to the customer by assuring through adherence to current Good Manufacturing Practice to provide product by overall intention and direction in organization through deep involvement of employees by understanding systems and procedures and giving services all the time to satisfy customer's exceeding expectations.

The company is to do business in india and ROW markets like Nepal, Srilanka, Algeria, Syria, Philippines, Nigeria, Zimbabwe, Panama} Bolivia} Costarica} Peru} Cuba} Dominican Republica} Trinidad and Tobago} Ukaraine, Benin, Kosovo, Middle East and African Territories. And then going for regulated markets like US/Europe.

Our motto is to serve the patients who are suffering with cancer.




**Eqic Dies & Moulds Engineers Pvt. Ltd.**

Plot # 9 & 10B, IV Phase Extn. IDA-Jeedimetla, Hyderabad - 500 055,
Andhra Pradesh, India.
Tel : +91 - 040 - 44567999 (Board)
Fax: +91 - 040 - 23097049/ 4456997
E-mail : srinivas@eqicindia.com

*With Best Compliments From*

XENOFIVE

**XENOFIVE CONSTRUCTIONS & PROJECTS PVT. LTD.**

#300, Xeno Space,
Plot No. 28, Arunodaya Colony,
Madhapur, Hyderabad, AP 500 081.
**Phone:** +91-40-39100009
**Fax:** +91-40-39108688
**Email:** info@xenofive.com, sales@xenofive.com
**Website:** www.xenofive.com

*With Best Compliments From*

## Makes Your Dream Project A Reality

Andhra Pradesh State Financial Corporation (APSFC), a statutory organization established in 1956 under State Financial Corporations Act 1951, with the chief objective of extending financial assistance for acquisition of fixed assets like land, buildings and Plant & machinery for setting up of Micro, Small & Medium Enterprises (MSME Sector). APSFC also extends medium term loans to existing profit making units to meet their short term financial requirements. Financial assistance is extended to enterprises engaged both in manufacturing and service sectors. The limit of assistance is from Rs.10.00 lakhs and up to Rs.800 lakhs to Proprietary and Partnership concerns and up to Rs.2000 lakhs for Private / Public Ltd. Companies / Co-operative Societies. APSFC got branches at all District Head Quarters covering all the districts of the State.

APSFC has been playing a significant role in taking the State to its rightful place on the Industrial map of the country. APSFC is the only state level organization which extends financial support to 1st generation entrepreneurs. The Corporation is also extending financial assistance to larger projects through joint financing with SIDBI and other Commercial Banks.

**Some of the schemes being operated by the Corporation are:**

General Loan for MSME sector - Loan for Tourism Related Facilities - hotels - Hospitals/Nursing Homes - Term loan to Practicing Doctors - MSME-Medium Term Loan - Corporate Loan -Loans under Marketing Assistance scheme for marketing of SSI Products - Credit Guarantee Scheme for Micro & Small Enterprises - Risk Capital Fund Scheme - Single Window Scheme -for financial assistance to SC/ST entrepreneurs.

**For Details - Contact**

**Andhra Pradesh State Financial Corporation** : HO: 5-9-194, Chirag Ali Lane, P.B.No.165, Hyderabad - 500 001, Phone Nos. 040 -23201646, 23201398, 23202550-54, 9866512501-04
Fax: (040) - 23202972 e-mail: ho@aDsfc.com, URL: www.apsfc.com

# Hemair

*The Global Company for the Clean Room Technology System Integration*





In the Services of Pharmaceutical, Biotechnology, Electronics and precision Engineering Industries

Hemair Operations in India have commenced in 1996, and is fully equipped with excellent manufacturing facilities at Hyderabad to design, Manufacture and execute the Turnkey Projects on Clean Room Technology System Integration of all Classes, Clean Air Air Conditioning and Ventilation Systems, Air Conditioning & Refrigeration Application Systems according to the cGMP guidelines of US, FDA and as per the procedures of ISO 14644-1.

### Products

- Double Skin Air Handling Units
- Single Skin Air Handling Units
- Fan Filter Units & Fan Coil Units
- Laminar Air Flow Benches
- Material Pass Boxes
- Garment Cabinets
- Dust Collection Systems
- Dispensing Booth
- Sampling Booth
- Factory Fabricated Ducts and Accessories
- Personal Air Showers for Clean Rooms
- Modular Clean Rooms

### Projects

- Clean Room Systems of all Standard Classes
- Central Air Conditioning Systems
- Clean Air Ventilation Systems
- Applications of Air Conditioning & Refrigeration
- Clean Room modular Panel & False ceiling
- Seasonal Controls & Instrumentation Packages

**Hemair Systems India Limited**
No.296/7/6&7/7 IDA Bollaram (Miyapur),
Hyderabad-502 325, A.P. India
An ISO 9001:2008 Company

Tel: +91 40 23018900 (10 Lines) Fax:+91 40 23018979
E mail: cag@hemair.net, admin@hemair.net
Web: www.hemairsystems.com

***Event 1***

*Inaugral function on 25.1.2009,*
*Chief guest Potturu Venkateswarao*
*special lecutre by*
*Malladi Srimannarayanamurthy garu on*
*Guru Sishya Sambhandam*
*mini Hall of Ravindra Bharathi, Hyderabad.*







***Event 2***

*function held on 21.3.2009,*
*chief guest Sadguru Sivanandamurthy garu*
*concert of Garimella Balakrishna Prasad garu*
*(Annamacharya Samkeerthanalu) at Ravindra Bharati*
*Hyderabad*

***Event 3***

*function held on 10.5.2009,*
*chief guest*
*Justice Bhaskararao garu*
*concert of Malladi Suribabu & Malladi Brothers*
*(Nadopaasana), Ravindra Bharati Hyderabad*







***Event 4***

*function held on 23.8.2009,*
*chief guest Sri I.V. Subbarao rao garu I.A.S.,*
*(Chief Electorial Officer)*
*Kuchipudi Dance BALLET By Sri Anil Kumar & Team.*
*Ravindra Bharati Hyderabad*

***Event 4***

*Sri Anil Kumar Performing dance on Sree Krishna leelalu on 23.8.2009, Ravindra Bharati*






***Event 5***

*function held on 21.2.2010,*
*Chief guest justice Prakashrao garu,*
*voilin concert of maestro Brothers*
*Kumaresh & Ganesh*
*Ravindra Bharati Hyderabad*

***Event 6***

*function held on 10.7.2010,*
*chief guest*
*Justice Noothy Rammohanrao garu,*
*flute concert of Shashank*
*Bhartiya Vidaya Bhavan, king koti, Hyderad*







***Event 7***

*function held on 21.7.2011,*
*chief guest Justice Noothy Ramamohanarao*
*music concert by Priya sisters*
*(V.Shanmukha Priya, V. Hari Priya)*
*Ravindra Bharati Hyderabad*




***Event 11***

*Chief guest Sri Jandhyala  Suresh,  Veena concert by Emani Kalyani 14.7.2013*




***Event 12***

*Chief guest Justice Mr. M.S. Ramachandra Rao, Veena concert by Jayawanth Naidu 25.1.2014*